

# 30న జిల్లాకు గవర్నర్ రాక

మేకవానిపాలెం గ్రామసభలో పాల్గొననున్న గవర్నర్ 2

పూర్తి సమాచారంతో సిద్ధంగా ఉండాలి : జిల్లా అధికారులకు కలెక్టర్ ఆదేశాలు

17వ వసంతంలోకి...
నేటి దినపత్రిక
సూర్య
ఎన్టీఆర్ - కృష్ణా
మంగళవారం 28 నవంబర్ 2023
పేజీలు 8

అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితో..

# సాగుతున్న పాలన

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషిచేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి

అత్యంత ప్రతిష్టాత్మకంగా 125 అడుగుల విగ్రహం, స్మృతివనం

ఉప ముఖ్యమంత్రి, దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ



వివరాలు 2లో...



# శరవేగంగా పనులు

- జనవరి నాటికి పూర్తి చేసి అంబేద్కర్ స్మృతివనం ప్రారంభోత్సవానికి సిద్ధం చేస్తున్నాం
- అంబేద్కర్ భావజాలాన్ని పునికి పుచ్చుకునే విధంగా నిర్మాణం
- రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్

వివరాలు 2లో



# పేర్లను నమోదు చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : ఆడుదాం ఆంధ్రరాష్ట్ర వ్యాప్త క్రీడా కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆసక్తిగల క్రీడాకారులందరూ తమ పేర్లను నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు పిలుపునిచ్చారు. సోమవారం నగరంలోని కలెక్టరేట్ స్పందన సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ ఆడుదాం ఆంధ్ర క్రీడల నిర్వహణ గోడపత్రాన్ని, మిగతా 7లో...

# క్రీడాప్రతిభకు అవకాశాలు



జిల్లాలో 605 సచివాలయాల పరిధిలో 245 క్రీడా మైదానాల్లో ఆడుదాం ఆంధ్రా పోటీలు

ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీల విజయవంతానికి కృషిచేయండి

అధికారులతో జిల్లా జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్

వివరాలు 7లో

శివనామస్మరణంతో

# దద్దరిల్లిన దివిసీమ

కనివిని ఎరుగని రీతిలో దేవాలయాల వద్ద పూజలు

వెల్లువిరిసిన ఆధ్యాత్మిక శోభ

పుణ్యస్నానాలు ఆచరించిన ప్రజలు



అవనిగడ్డ మేజర్ న్యూస్ : దివిసీమ శివనామ స్మరణంతో దద్దరిల్లింది. కార్తీక పౌర్ణమి సోమవారాన్ని పురస్కరించుకుని భక్తులు కనివిని ఎరుగని రితీలో దేవాలయాల వద్ద పూజలు నిర్వహించడంతో ఆధ్యాత్మిక శోభ వెల్లువిరిసింది. కార్తీక రెండవ సోమవారం పౌర్ణమి సంయుక్తంగా 250 సంవత్సరాల క్రితం రావడం మరళా ఈ సోమవారమే కలిసి రావడంతో వేకువ జామునే కృష్ణా నది వద్దున దివిసీమ వ్యాప్తంగా గ్రామాల ప్రజలు పుణ్యస్నానాలు ఆచరించారు. కొత్త పేట కృష్ణానది సమీపంలో గల షిరిడి సాయి ఆలయం, ప్రసన్నాంజనేయ మిగతా 7లో

# అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితో సాగుతున్న పాలన



**బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషిచేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి**

**అత్యంత ప్రతిష్టాత్మకంగా 125 అడుగుల విగ్రహం, స్మృతివనం..**

**మంత్రి కొట్టు సత్యనారాయణ**

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** బాబా సాహెబ్ డా. బీఆర్ అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి బడుగుబలహీన వర్గాల అభ్యున్నతికి కృషిచేస్తున్నారని ఉప ముఖ్యమంత్రి, దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. విజయవాడ స్వరాజ్య మైదానంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మితమవుతున్న 125 అడుగుల ఎత్తయిన డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహం, స్మృతివనం పనులను ఉప ముఖ్యమంత్రి, దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున.. జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు, అధికారులతో కలిసి సోమవారం ఉదయం పరిశీలించారు. పనుల సత్వర పూర్తికి అధికారులకు మార్గనిర్దేశనం చేసిన అనంతరం ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ మీడియాతో మాట్లాడుతూ డా. బీఆర్ అంబేద్కర్ భావజాలాన్ని ఆకళింపు చేసుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి సామాజిక అంతరాలను తొలగించి.. సమసమాజ స్థాపనతో సామాజిక సాధికారత కల్పించేందుకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. గాంధీజీ కలలుగన్న అసలైన గ్రామ స్వరాజ్యం స్థాపనకు కృషిచేస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా డా. బీఆర్ అంబేద్కర్‌కు అత్యున్నత గౌరవం కల్పిస్తూ నగరం నడిబొడ్డున విశాల స్థలంలో అంబేద్కర్ విగ్రహం రూపుదిద్దుకుందన్నారు. ఆ మహనీయుని జీవితంలోని ప్రధానఘట్టాలను నేటి తరం తెలుసుకొని, భావితరాలకు అందించేందుకు వీలుగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. స్మారక మ్యూజియం, స్మారక హాల్, గ్రంథాలయం వంటివాటితో అత్యంత ఉన్నతంగా తయారవుతోందని.. త్వరలోనే విగ్రహావిష్కరణ వేడుకను నిర్వహించేందుకు కృషిచేస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ తెలిపారు.

**సామాజిక సమతుల్యత లక్ష్యంగా సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున**

సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున మాట్లాడుతూ బాబా సాహెబ్ డా. బీఆర్ అంబేద్కర్ సామాజిక సమతుల్యత, విప్లవాల ఆశయాల స్ఫూర్తితో 70 ఎకరాల విశాల ప్రాంతంలో రూ. 400 కోట్లతో బీఆర్ అంబేద్కర్ విగ్రహం, స్మృతివనం చారిత్రాత్మకంగా రూపుదిద్దుకుంటున్నాయని పేర్కొన్నారు. చివరిదశలోఉన్న పనులను సత్వరం పూర్తిచేసి ప్రారంభోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. డా. అంబేద్కర్ తన జీవితంలో స్పృశించిన అంశాలను, ఒడుదొడుకులను, కీలక ఘట్టాలను తెలియజెప్పేలా గొప్ప ప్రాంతంగా అంబేద్కర్ స్మృతివనాన్ని తీర్చిదిద్దుతున్నట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు విలువైన సలహాలు సూచనలు ఇస్తున్నారని. ఆయన మార్గనిర్దేశనం మేరకు పనులను ప్రణాళికాయుతంగా చేపడుతున్నట్లు వివరించారు. జిల్లా కలెక్టర్, కమిషనర్ ప్రత్యేక చొరవ, కృషితో ప్రాంగణం ఉన్నతంగా రూపుదిద్దుకుంటున్నట్లు మంత్రి మేరుగు నాగార్జున వెల్లడించారు.

మంత్రుల వెంట సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ బీవీ విజయభారతి, ఎస్సీ కమిషన్ సభ్యులు కాళే పుల్లారావు, దళిత ఛాంబర్ ఆఫ్ కామర్స్ స్టేట్ కోఆర్డినేటర్ కేవీ రమణరావు, మాదిగ పోరాట పరిరక్షణ సమితి ప్రతినిధి మేదర సురేష్, కేసీపీ ప్రాజెక్టు సీఎండీ కె.అనిల్ కుమార్, డైరెక్టర్ వాసుదేవరావు, చీఫ్ ఇంజనీర్ నరసింహారావు, ప్రాజెక్టు మేనేజర్లు కె.కృష్ణమోహన్, జావీద్ తదితరులు పాల్గొన్నారు.

# 30న జిల్లాకు గవర్నర్ రాక



**మేకవానిపాలెం గ్రామసభలో పాల్గొననున్న గవర్నర్**

**పూర్తి సమాచారంతో సిద్ధంగా ఉండాలి**

**జిల్లా అధికారులకు కలెక్టర్ ఆదేశాలు**

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** ఈనెల 30వ తేదీన రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ జిల్లాకు రానున్నారని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు వెల్లడించారు. సోమవారం నగరంలోని కలెక్టరేట్లో సమావేశ మందిరంలో స్పందన కార్యక్రమం నిర్వహించిన అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా ఈ నెల 30వ తేదీన మచిలీపట్నం మండలం మేకవానిపాలెం గ్రామంలో జరిగే గ్రామసభలో రాష్ట్ర గవర్నర్ పాల్గొంటారన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం కిసాన్ సమాన్, ఆయుష్మాన్ భారత్, పీఎం గరీబ్ కళ్యాణ్ అన్న యోజన, పిఎం ఆవాస యోజన, పిఎం విశ్వకర్మ, పీఎం పోషణ్ అభియాన్ వంటి 17 సంక్షేమ పథకాల లబ్ధిదారుల జాబితా, వారికి అందిన ఆర్థిక సహాయం తదితర వివరాలు మండలాల వారీగా సంబంధిత జిల్లా అధికారులు పూర్తి సమాచారంతో సిద్దంగా ఉండాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నేరుగా కొన్నింటిని, రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి మరికొన్నింటిని ఈ సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. వాటిని ప్రజలకు అర్థమయ్యే రీతిలో రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఏ పేరుతో పిలుస్తున్నారో ఆ పేరును తెలియచేయాల్సి ఉంటుందన్నారు. రాష్ట్ర గవర్నర్ పథకాల లబ్ధిదారులతో కాసేపు ముఖాముఖి మాట్లాడుతారన్నారు. వారి అభిప్రాయాలను, విజయగాధలను అడిగి తెలుసుకుంటారని, అందుకు తగ్గ ఏర్పాట్లు అందుకు తగ్గ ఏర్పాట్లు సజావుగా చేయాలన్నారు. లబ్ధిదారులను గుర్తించి వారితో మాట్లాడే అవకాశం కల్పించాలన్నారు. రాష్ట్ర గవర్నర్ విజయవాడ నుండి మచిలీపట్నం వచ్చే జాతీయ రహదారి మార్గంలో ఎక్కడ కూడా ప్లాస్టిక్ చెత్తాచెదారాలు కనిపించరాదని వాటిని తొలగించి పరిశుభ్రంగా ఉంచాలని, ముళ్ళ చెట్లు తొలగించాలని, పారిశుద్యం సజావుగా ఉండాలని సూచిస్తూ ఇందుకోసం సంబంధిత ఉయ్యూరు ఆర్డీఓ, మునిసిపల్, పంచాయతీ అధికారులను ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ పెద్ది రోజా, డిపిఓ నాగేశ్వర్ నాయక్, మూడావిసి రాజ్యలక్ష్మి, జడ్పీ సీఈవో వి జ్యోతిబసు, డీఈవో తాహెరా సుల్తానా, డిఆర్‌డిఏ పిడి పిఎస్ఆర్ ప్రసాద్, మునిసిపల్ కమిషనర్ చంద్రయ్య తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# శరవేగంగా పనులు



**జనవరి నాటికి పూర్తి చేసి అంబేద్కర్ స్మృతివనం ప్రారంభోత్సవానికి సిద్ధం చేస్తున్నాం..**

**అంబేద్కర్ భావజాలాన్ని పునికి పుచ్చుకునే విధంగా నిర్మాణం..**

**పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్**

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** బాబా సాహెబ్ డా. బీఆర్ అంబేద్కర్ స్మృతి వనం పనులు శరవేగంగా జరుగుతున్నాయని జనవరి నాటికి పనులు పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయనున్నామని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. నగరంలోని స్వరాజ్య మైదానంలో ప్రతిష్టాత్మకంగా రూపుదిద్దుకుంటున్న 125 అడుగుల డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహం, స్మృతివనం పనులను రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, స్పెషల్ సిఎస్ వై శ్రీలక్ష్మి సోమవారం ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ మీడియాతో మాట్లాడుతూ డా. బీఆర్ అంబేద్కర్ స్మృతివనం పనులను రోజుకు 500 మంది కార్మికులు, ఇంజనీర్లు, ఆర్కిటెక్చర్, ఏపిఐఐసి, సాంఘిక సంక్షేమ శాఖ, నగరపాలక సంస్థ, యంఏయుడి, సమన్వయంతో వేగవంతం చేస్తున్నామన్నారు. సుమారు 410 కోట్ల రూపాయల వ్యయంతో విశాలమైన 20 ఎకరాల స్థలంలో నిర్మాణం చేస్తున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అంబేద్కర్ స్మృతి వనం పనులపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ ఇప్పటికే 20కు పైగా సమీక్షలు చేసి ఎప్పటికప్పుడు అధికారులకు సూచనలు చేస్తున్నారన్నారు. డా. బిఆర్ అంబేద్కర్ భావజాలాన్ని ఆకళింపు చేసుకొని సామాజిక అంతరాలను తొలగించి, సమసమాజ స్థాపనతో సామాజిక సాధికారత కల్పించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషిచేస్తున్నారని, పేద బడుగుబలహీన వర్గాల స్థానం నా గుండెల్లో ఉందని భావిస్తూ కార్యరూపాన్ని దాల్చేవిధంగా స్మృతివనం ద్వారా భారతదేశ దృష్టిని ఆకర్షించే విధంగా నిర్మాణం





చేస్తున్నామన్నారు. కన్వెన్షన్ సెంటర్, శ్లాబ్ పనులు పూర్తి కావచ్చాయన్నారు. థియేటర్, మ్యూజిక్ ఫౌంటెన్, స్మారక మ్యూజియం, స్మారక హాల్, గ్రంథాలయం వంటి నిర్మాణాలతో ఉన్నతంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. ప్రపంచ, దేశ పర్యాటకులలో ఆకర్షించే విధంగా నిర్మాణాలు చేస్తున్నామని అంబేద్కర్ జీవితాన్ని కళ్లకు కట్టినట్లు చూపే విధంగా, అత్యున్నత గౌరవం కల్పిస్తూ నగరం నడిబొడ్డున విశాల స్థలంలో అంబేద్కర్ విగ్రహం రూపుదిద్దుకుంటుందన్నారు. మహనీయుని జీవితంలోని ప్రధానఘట్టాలను నేటి తరం తెలుసుకొని, భావితరాలకు అందించేందుకు వీలుగా నిర్మాణం చేస్తున్నట్లు మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు.

రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి స్పెషల్ సిఎస్ వై శ్రీలక్ష్మి మాట్లాడుతూ స్మృతివనం పనులలో ప్రధానంగా 1.2 కిలో మీటర్ల వాకింగ్ ట్రాక్‌తో పాటు 300 చెట్లుతో పాటు 8 ఎకరాల విస్తీరణలో పచ్చదనంతో పరిశరాలను ఆహ్లాదకరంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. విగ్రహం క్రింద భాగంలో అంబేద్కర్ జీవిత విశేషాలను భవిషత్ తరాలు తెలుసుకునే విధంగా మిని థియేటర్ 1600 మంది కూర్చునే విధంగా కన్వెన్షన్ సెంటర్ నిర్మాణం చేస్తున్నామని జనవరి నాటికి పనులు పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేస్తున్నామని స్పెషల్ సిఎస్ వై శ్రీలక్ష్మి అన్నారు.

మంత్రితో పాటు మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, లిడ్‌క్యాప్ చైర్మన్ కె. రాజశేఖర్, కేసీపీ ప్రాజెక్టు సీఎండీ కె.అనిల్ కుమార్, డైరెక్టర్ వాసుదేవరావు, చీఫ్ ఇంజనీర్ నరసింహారావు, ప్రాజెక్టు మేనేజర్లు కె.కృష్ణమోహన్, జావీద్ తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే బలం

## ఎంపీపీ మలక్ బషీర్



**కంచికచర్ల నవంబర్ 27 మేజర్ న్యూస్ :** వై ఏపీ నీడ్స్ జగన్ పెండ్యాలలో జరిగిన కార్యక్రమంలో వైసిపి పార్టీ నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్సీ సమక్షంలో తనపై దాడులు చేశారని పత్రికలలో వచ్చిన కథనాలు అవాస్తమని సోమవారం ఎంపీపీ మలక్ బషీర్ ఖండించారు. ఆ కార్యక్రమానికి ముందు ఎంపీపీని ఎమ్మెల్సీ తన కార్యాలయానికి పిలిపించి సచివాలయంటూ నుండి పెండ్యాలలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమానికి తనను హాజరు కావలసిందిగా తెలిపారు. గ్రామంలో ఎంపీటీసీ ఈ కార్యక్రమం చేస్తున్నారని నాకు ఇంతవరకు సమాచారం ఇవ్వలేదని అందుకు నేను రాలేనని తెలపగా ఎమ్మెల్సీ ఈ కార్యక్రమం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందినది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త నుండి నాయకులు వరకు ప్రతి ఒక్కరు హాజరుకావాలని అందులో భాగంగానే నువ్వు కూడా తప్పనిసరిగా రా వాలని అన్నారని తెలిపారు. అదేవిధంగా ఎమ్మెల్సీ వచ్చే సమయంలో పెండ్యా ల కాలనీ వద్ద తానుండగా ఎమ్మెల్సీ ప్రచార రథం ఎక్కించడం జరిగిందన్నారు. వైసిపి ముసుగులో ఉన్న కొంతమంది నాయకులు ప్రచార ర్యాలీలో వైసిపి కార్యకర్తలు కాకుండా ప్రతిపక్షాలకు సంబంధించిన వారిని పిలిచి ర్యాలీ నిర్వహించడంతో గందరగోళం ఏర్పడిందన్నారు ఎంపీపీ మలక్ బషీర్ ను ప్రచార రథంపై నుండి దించాలని నినాదాలు ఇవ్వడం జరిగిందన్నారు. నిజంగా ప్రచార ర్యాలీలో ప్రతిపక్షాల పార్టీల కార్యకర్తలు ఉన్నారు కాబట్టే ఆ విధంగా జరిగిందని నిజంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పార్టీ బలోపేతం కోసమే పోరాడుతాడని పార్టీని బలహీనపరిచే విధంగా చేయరని ఇదంతా మోసపూరితంగా పార్టీని బలహీనపరిచేందుకు జరిగిందన్నారు. ఈ క్రమంలో మాట మాట జరిగిందే కానీ నాపై ఎటువంటి దాడి జరగలేదన్నారు. నేను ప్రచార రథం దిగి వెళుతుంటే నాతో పాటు ఎమ్మెల్సీ కూడా ప్రచార రథం దిగి నా వెంటే మా ఇంటికి వచ్చారని తెలిపారు. వైసిపి పార్టీలో ఉండి ప్రతిపక్షాలకు అండగా ఉండేవారిని ఎమ్మెల్యే డాక్టర్ జగన్ మోహన్ రావు, అరుణ్ కుమార్ లు గుర్తించి అటువంటి వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ఎంపీపీ కోరారు.



## కార్యాలయంలో ఫర్నిచర్ నిమిత్తం విరాళం

**హనుమాన్ జంక్షన్, నవంబర్ 27, మేజర్ న్యూస్ :** మానవత హనుమాన్ జంక్షన్ శాఖ ప్రతినెల జరిగే సమావేశాన్ని ఏలూరు రోడ్ లోని మానవతా కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో డిసెంబర్ 3న ప్రారంభించబోతున్న నూతన కార్యాలయ భవనం ఏర్పాట్ల గురించి చర్చించారు. కార్యాలయంలో ఫర్నిచర్ నిమిత్తం జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, మానవతా రాష్ట్ర కన్వీనర్, కృష్ణాజిల్లా సెంట్రల్ కమిటీ శాశ్వత చైర్మన్, హనుమాన్ జంక్షన్ శాఖ చైర్మన్ మారుబోయిన కోటేశ్వరావు రూ.1,11,111 లక్షల విరాళాన్ని అందించారు. డిసెంబర్ 3వ తేదీన భవన ప్రారంభోత్సవం రోజు భోజనాల నిమిత్తం డైరెక్టర్ కొట్నాని రామచంద్ర రావు రూ.5 వేల విరాళాన్ని అందించారు. వారిద్దరికీ మానవత హనుమాన్ జంక్షన్ శాఖ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మానవతా అధ్యక్ష కార్యదర్శులు సుబ్బాచారి, కళ్ళేపల్లి నారాయణరావు, ట్రజరర్ పాబోలు గణేష్ బాబు, వడ్డి రాజేశ్వరరావు, వేగిరెడ్డి సూర్యనారాయణ, పి వి ఎస్ చలం, జన్యావుల సత్యనారాయణ, నారాగాని కొండలరావు, చక్కా సుబ్బారావు, బాణాల నరసింహారావు, రేవిణిశెట్టి సూర్యనారాయణ, గోళ్ళ మల్లిఖార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కార్తీక పౌర్ణమి పూజలు లక్ష దీపోత్సవం





**హనుమాన్ జంక్షన్, నవంబర్ 27, మేజర్ న్యూస్ :** కార్తీక పౌర్ణమి సందర్భంగా హనుమాన్ జంక్షన్ పరిసర గ్రామాల్లోని దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. భక్తులు ఉదయం నుండి నియమనిష్టలతో ఉపవాస దీక్షలు పాటించి దీపోత్సవం నిర్వహించారు. బాపులపాడు మండలం శేరినరసన్నపాలెం గ్రామంలో రావిచెట్టు శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద అడపా కాశీ అన్నపూర్ణ ఏర్పాటు చేసిన ఒక లక్షా ఎనిమిది వేల దీపాలను అడపా కాశీ అన్నపూర్ణ, బాల రవి కిరణ్, దివ్య తదితరులు వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులు, భక్తులు భక్తిప్రపత్తులతో అధిక సంఖ్యలో దీపోత్సవంలో పాల్గొన్నారు. భక్తులకు తాంబూలాలు అందించారు.

## ఆంధ్ర ప్రదేశ్ కు జాతీయ స్థాయిలో బెస్ట్ పర్ఫార్మెన్స్ అవార్డ్

### మత్తు వైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఉప్పులేటి



**హనుమాన్ జంక్షన్, నవంబర్ 27, మేజర్ న్యూస్ :** ఇండియన్ సొసైటీ ఆఫ్ అనేస్తేషలజీ 70 వ వార్షిక సదస్సు హర్యానాలోని గురుగ్రామ్ లో ఈ నెల 25, 26న నిర్వహించారు. ఈ సదస్సులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖకు 5 అవార్డ్స్ వచ్చినట్లు మత్తు వైద్యుల సంఘం రాష్ట్ర అధ్కకులు డాక్టర్ ఉప్పులేటి తారక ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 30 రాష్ట్రల నుండి 5 వేల మందికి పైగా మత్తు వైద్యులు ఈ సదస్సులో పాల్గొన్నారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ కు ప్రథమ బహుమతిగా జాతీయ స్థాయిలో స్టేట్ బెస్ట్ పర్ఫార్మెన్స్ అవార్డ్ వచ్చిందని ఆనందం వ్యక్తం చేశారు. డాక్టర్ ఆళ్ల ప్రశాంతికి ప్రెసిడెంటల్ అవార్డు లభించిందని తెలిపారు. వరల్డ్ అనేస్తేసియా డే కి 2 వ జాతీయ అవార్డు లభించింది. వైజాగ్ సిటీ బ్రాంచ్ కి బెస్ట్ అవార్డ్ లభించిందని ఉప్పులేటి తెలిపారు. సందర్భంగా ఐ ఆర్ సి ఎఫ్ చైర్మెన్ డాక్టర్ చక్రారావు, డాక్టర్ భీమేశ్వర్, డాక్టర్ కామేశ్వరరావు, డాక్టర్ వినయ్, డాక్టర్ వేణుగోపాల్ తదితరులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## కొత్త ఓటర్ల నమోదు కార్యక్రమము




**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** ది.27-11-2023 న ఆంధ్ర లయోలా కాలేజిలో 18-19 వయస్సు గల కొత్త ఓటర్ల నమోదు కార్యక్రమంను అడిషనల్ కమిషనర్ (జనరల్), వీఎంసీ, 81-విజయవాడ తూర్పు నియోజకవర్గమునకు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి అయిన కె. శకుంతల సంబందిత సూపర్ వైజర్స్, బూత్ లెవెల్ అధికారులతో కలిసి Voter Helpline App ద్వారా, ఆన్‌లైన్ ద్వారా లేదా సంబంధిత బీఎల్వోను సంప్రదించి ఫారం -6 ద్వారా ఓటు నమోదు చేసే ప్రక్రియను, ఓటు యొక్క ఆవశ్యకతను విద్యార్ధులకు వివరించారు. ప్రస్తుతము, కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియ ది.09-12-2023 వరకు జరుగుచున్నందున Voter Helpline App ద్వారా, ఆన్‌లైన్ ద్వారా లేదా సంబంధిత బీఎల్వోను సంప్రదించి ఫారం -6 దాఖలు చేసి ఓటును పొందగలరని తెలియజేసినారు..





## ప్రభంజనంలా లోకేష్ పాదయాత్ర పునః ప్రారంభం

### మాజీ ఎంపీ కొనకళ్ళతోపాటు రాజోలు తరలివెళ్లిన టీడీపీ నాయకులు

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ యువ నేత నారా లోకేష్ పాదయాత్ర సోమవారం ఉదయం రాజోలులో పునః ప్రారంభమైంది ఈ కార్యక్రమానికి కొనకళ్ల నారాయణరావు తోపాటు జిల్లాకు చెందిన పలువురు టీడీపీ నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా కొనకళ్ల నారాయణరావు మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని కూల్చడమే లక్ష్యంగా లోకేష్ పాదయాత్ర కొనసాగుతుందన్నారు. ఈ యాత్రకు ప్రజలు ప్రభంజనంగా తరలివచ్చారన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఓటమికి ఇదే సంకేతమన్నారు. అన్యాయాలు, అక్రమాలు,దౌర్జన్యాలు,దోపిడీలు ఎజెండాగా పెట్టుకొని జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో పాలన సాగిస్తున్నారన్నారు. ఆ పాలనకు చరమ గీతం పాడేందుకు ప్రజలు సిద్ధమయ్యారన్నారు. రాష్ట్ర అభివృద్ధికి ఎనలేని కృషిచేసి ప్రపంచ దృష్టిని ఆకర్షించిన తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై అక్రమ కేసులు బనాయించి జైల్లో పెట్టడంతోనే జగన్మోహన్ రెడ్డి పతనం తుది దశకు చేరిందన్నారు. ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీకి అధికారాన్ని కట్టబెట్టేందుకు రాష్ట్ర ప్రజానీకం కంకణ బద్ధులై ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్చార్జిలు కొల్లు రవీంద్ర, మండలి బుద్ధప్రసాద్, బోడె ప్రసాద్, యార్లగడ్డ వెంకట్రావు, వర్ల కుమార్ రాజా, కాగితం కృష్ణ ప్రసాద్,టిడిపి రాష్ట్ర నాయకులు ప్రముఖ బీసీ నేత కొనకళ్ళ జగన్నాథరావు (బుల్లయ్య) బత్తిన దాసు తదితరులు పాల్గొన్నారు.

## మొదటి సాధారణ సమావేశం



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** వ్యవసాయం మార్కెట్ కమిటీ మచిలీపట్నంలో చైర్మన్, పాలకవర్గ సభ్యులు యొక్క మొదటి సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రైతులకు రైతుబంధు కార్డు ద్వారా దాన్యము. ధాన్యం గోడంలలో నిల్వ చేసుకొనుటకు, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం గురించి, మార్కెట్ కమిటీ ఆదాయము మెరుగుపరుచుటకు అదనముగా చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేయుట, మొదలగు అంశములు చర్చించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ గాడెల్లి డేవిడ్ సామ్యూల్, వైస్ చైర్మన్, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## కృష్ణాజిల్లా కలెక్టర్ పనితీరు ప్రశంసనీయం



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** కృష్ణాజిల్లాలో ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తూ తన పనితీరుతో జిల్లా ప్రజల మన్ననలు పొందుతున్న కలెక్టర్ పి. రాజబాబు అభినందనీయులని ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్ బాబు పేర్కొన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో అసోసియేషన్ ఆధ్వర్యంలో కలెక్టర్ రాజా బాబు ను మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. ఉయ్యూరుకు చెందిన ఉపాధ్యాయలు పులవర్తి ఎలీషా కలెక్టర్ చిత్రపటాన్ని గీసి ఆయనకు బహుకరించారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ బందరు కోర్టు పనులు వేగవంతం చేయడం, జిల్లా ప్రధాన కేంద్రంలో పలు అభివృద్ధి పనులు,కలెక్టరేట్ సుందరీకరణ, స్పందన ద్వారా బాధితులకు న్యాయం అందించేలా కలెక్టర్ నిబద్ధతతో కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ నిర్ణయాలను అధికారులు నిబద్ధత, నిజాయితీతో అమలు చేయడం ద్వారా సామాన్య ప్రజలకు అత్యుత్తమ సేవలు అందుతాయని సురేష్ బాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు ఎం. వెంకటేశ్వరరావు, మాచవరపు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## త్వరగా కొలుకుని ప్రజాక్షేత్రంలోనికి రావాలి



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** అనారోగ్యం నుండి త్వరగా కొలుకుని ప్రజాక్షేత్రం లోనికి రావాలని రాయపూడిని రాష్ట్ర సర్పంచ్ ల సంక్షేమ సంఘ అధ్యక్షులు రాష్ట్ర బిసి నాయకులు చిలకలపూడి పాపారావు అన్నారు. జనసేన పార్టీ జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు అగష్టు 27 వ తేదిన అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొంది ఇటీవలె గృహానికి రావడం తో విషయం తెలుసుకున్న చిలకలపూడి పాపారావు సోమవారం రాయ పూడి నివాసానికి వెళ్ళి ఆరోగ్యంపై ఆరాతీసి వివరాలు తెలుసుకుని త్వరగా కొలుకుని రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజాక్షేత్రంలోనికి రావాలని కోరారు. చిలకలపూడి వెంట మోపిదేవి జనసేన పార్టీ అధ్యక్షులు పూడషపు హరి గోపాల్, పార్టీ నాయకులు మత్తి సుబ్రహ్మణ్యం, పార్టీ పెద్దలు తదితరులు పాల్గోని రాయపూడిని పరామర్శించారు. ఈ సందర్భంగా రాయపూడి వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## శికినం కాళిదాసు మరణం మచిలీపట్నానికి తీరని లోటు



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** కోస్తా జాతీయ రహదారి ఏర్పాటు కోసం విజయకృష్ణ జన జాగృతి సంస్థ కన్వీనర్ కాళిదాసు కృషి మరువలేనిదని మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ అన్నారు. శికినం కాళిదాసు ప్రథమ వర్ధంతి స్థానిక ఈడేపల్లి ప్రభుత్వ, వికలాంగులు శరణాలయంలో కాళిదాసు కుటుంబ సభ్యులు స్నేహితులు నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కోస్తా జాతీయ రహదారి ఏర్పాటు కోసం, పింగళి వెంక య్య పేరున పోస్టల్ స్టాంప్ విడుదల చేయడంలో, మచిలీపట్నంలో ప్రధాన పోస్టల్ కార్యాలయం నిర్మాణంలోనూ, జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్యకు భారతరత్న ఇవ్వాలని జిల్లా వ్యాప్తంగా లక్ష సంతకాలు సేకరిం చి రాష్ట్రపతికి అందజేయడంలో ఎనలేని కృషి చేసిన కాళిదాసు మరణం మచిలీపట్నానికి తీరని లోటని అన్నారు. నిరంతరం ప్రజా సమస్యల పట్ల పోరాటం చేసే కాళిదాసు మరణం మచిలీపట్నానికి తీరనీ లోటు అని భార తీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పంతం గజేంద్ర రావు అన్నారు. ఈ సందర్భంగా కాళిదాసు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో శికినం భాస్కర్, సికనం శ్రీనాథ్ సికినం శిరీష, తెలుగు చలనచిత్ర గేయ రచయిత గోసాల రాంబాబు, వేములపల్లి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికల్లో జగన్ మోహన్‌రెడ్డికి బుద్ధి చెబుతాం



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** బిసి ద్రోహి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డికి తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని తెలుగుదేశం పార్టీ కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్ అన్నారు. సోమవారం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బిసిల వెన్ను విరుస్తున్న జగన్‌మోహన్‌రెడ్డి పుస్తకాన్ని తెలుగుదేశం పార్టీ బిసి నేతలతో మండలి వెంకట్రామ్ ఆవిష్కరించి మాట్లాడారు. జగన్‌రెడ్డి పాలనలో సామాజిక న్యాయం అనేది మచ్చుకైనా కానరావడం లేదని, బిసిలకు మేలు చేసినట్లుగా చెప్పుకుంటూ ముఖ్యమంత్రి సాధికార బస్సు యాత్రలు చేస్తున్నారని, రాను న్న ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డికి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నా రన్నారు. బిసిలకు అండగా ఉండే 30 సంక్షేమ పథకాలను జగన్‌మోహ న్‌రెడ్డి రద్దుచేశారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, మాజీ ఎం.పి.పి లుక్కా పిచ్చయ్య, బిసి నాయకులు మోగావత్తు గోపి, లుక్కా శ్రీనివాసరావు, మండలి రాంమోహన్‌రావు, పులిగడ్డ నాంచారయ్య, విశ్వనాధుని మురళి, కౌతవరపు వెంకటేశ్వరరావు, తండు గంగాధర్, యలవర్తి చిన్న లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలకు పరిష్కార వేదిక స్పందన






## స్పందన కార్యక్రమంలో వచ్చిన 18 ఫిర్యాదులు

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** నగరపాలక నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో సోమవారం ఉదయం ఏర్పాటు చేసిన స్పందన కార్యక్రమంలో వచ్చిన 18 ఫిర్యాదులకు విజయవాడ నగర పాలక సంస్థ మేయర్ ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారాలు అం దించాలని అధికారులకు ఆదేశించారు. సోమవారం నిర్వహించిన స్పందన లో 18 ఫిర్యాదులు అర్జీలను మేయర్ స్వీకరించారు. పట్టణ ప్రణాళిక విభాగం-7, ఇంజినీరింగ్ విభాగం-5, ప్రాజెక్ట్ ఆఫీసర్ (యు.సి.డి)-3, ఎస్టేట్ విభాగం-1, హెల్త్ విభాగానికి 1, ఎడ్యుకేషన్ విభాగానికి 1కు సంబంధించి అందుకున్న సమస్యలకు నిర్దిష్ట గడువులోపు పరిష్కారం అందించాలని సంబంధిత అధికారులను మేయర్ ఆదేశించారు. సమస్యలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్స్ ) కె.వి. సత్యవతి, అడిషనల్ కమిషనర్ (జనరల్ ) కె.శకుంతల, చీఫ్ మెడికల్ ఆఫీసర్ రత్నావళి, ప్రాజెక్ట్ ఆఫీసర్ (యు సి డి) రోహిణి, సిటీ ప్లానర్ జీ.వి.జీ.ఎస్.వి ప్రసాద్, యస్.ఈ (వర్క్స్)నరసింహ మూర్తి, ఎ.ఒ నరసింహ మూర్తి, ఆర్.యఫ్.ఒ వెంకటేశ్వర రావు పాల్గొన్నారు.

## వైఎస్సార్ కాంతి పథం ఆధ్వర్యంలో జండర్ ఆధారిత హింసకు వ్యతిరేకంగా ర్యాలీ



**వత్సవాయి నవంబర్ 27 మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ నిర్వహించు నవంబర్ 25 నుండి డిసెంబర్ 22 వరకు జరుగు జండర్ ఆధారిత హింసకు వ్యతిరేకంగా జాతీయ కార్యక్రమం లో భాగంగా స్వయం సహాయక సంఘాలు సభ్యులతో స్థానిక మండల తహశీల్దార్ కార్యాలయం నుండి మండల మహి ళా సమైక్య కార్యాలయం వరకు జెండర్ ఆధారిత హింస కు వ్యతిరేకంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సం దర్భంగా ఎమ్మార్వో పి వైకుంఠ రావు మాట్లాడుతూ సమా జంలో స్త్రీ, పురుషుల వివక్షత ఎంతో ఉందన్నారు. సమా జం అభివృద్ధి పథంలో నడవాలంటే స్త్రీ, పురుష వివక్షత ఉండకూడదన్నారు. అన్ని రంగాల్లో స్త్రీలు పురుషులతో పోటీ పడి విజయాలు సాధిస్తున్నారని అన్నారు. ఇలాంటి అవగాహన ర్యాలీలు నిర్వహించి ప్రజ ల్ని బలోపేతం చేయాలన్నారు. తదనం తరం ఎంపీపీ కొలుసు రమాదేవి మాట్లా డుతూ సమాజంలోని స్త్రీలు పురుష లతో పాటు పోటీ పడి అన్ని రంగాల్లో స్త్రీలు అభివృద్ధి పథంలో ఉన్నారని ఇంకెందుకు ఈ వివక్షత అని ఆమె అన్నా రు. ప్రతి ఒక్క డ్వాక్రా సభ్యురాలు జండర్ ఆధారిత హింస కు వ్యతిరేకంగా వివక్షత సూపరాదని, సమాజాన్ని మేల్కొల్పాలని ఆమె అన్నారు.అనంతరం మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు గంగిపోగు శిరీష మాట్లాడుతూ స్వా తంత్ర భారతవానిలో దేశం పురోగతి చెందుతున్న స్త్రీలు పై అఘాత్యాలు, హత్యలు, మానభంగాలు జరుగుతూనే ఉన్నాయన్నారు. పురుషులు కంటే తక్కువ ఏమీకాదు అనే రీతిలో ప్రపంచంలోనే పోటీ పడి విజయాలు సాధి స్తుంటే ఇంకెందుకు ఈ వివక్షత అని అన్నారు.అనంతరం ఏపిఎం సి.హెచ్ సుధారాణి ర్యాలీలో పాల్గొన్న వారితో జండర్ ఆధారిత హింసకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూక్య సీతమ్మ, జడ్పీటీసీ సభ్యులు యేశపోగు దేవమణి, కొలుసు తిరుపతిరావు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ బి. సూరమ్మ, సీసీలు వెంకటేశ్వర్లు, స్వరూపరాణి, శ్రీనివాసరావు,ఏఎన్ఎంలు, అంగన్వాడీ టీచర్స్, ఆశా కార్యకర్తలు,మండల మహిళా సమైక్య కార్యాలయ సిబ్బంది, స్వయం సహాయక సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

# కోలాహలంగా కార్తీక వన సమారాధన



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** ఆర్యవైశ్య సంస్థల ఆధ్వర్యంలో కోలాహలంగా వన సమారాధన కార్యక్రమం నిర్వహించారు. కార్తీక మాసం పురస్కరిం చుకొని ఆర్యవైశ్య సంఘం, మండల ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం, వాసవి సేవాదళ్, వాసవి క్లబ్, శ్రీ వాసవి మహిళా మండలి తదితర స్వచ్ఛంద సేవా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో బంటుమిల్లి రోడ్డు లోని స్థానిక చిట్టూరి మాధవరావు తోటలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి చిన్నా నేతృత్వంలో నిర్వహించిన ఆర్యవైశ్య కార్తిక వన సమారాధన కోలాహలంగా జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతంలో జల్లూరి రామ మోహన్ రావు, పార్వతి దేవి దంపతులు జల్లూరి శ్రీనివాస్, స్వరూప దంపతులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి పెడన పట్టణ పరిసర ప్రాంతా ఆర్యవైశ్య సోదర సోదరీమణులు వేలాదిమంది అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ స్వామి వారి అన్నప్రసాదాన్ని స్వీకరించా రు. ఈ సందర్భంగా పట్టణ శ్రీ వాసవి మహిళా మండలి వారు లలిత పారాయణ చదివారు ఈ సందర్భంగా పట్టణ శ్రీ వాసవి మహిళా మండలి వారు ఆటలు, పాటలు, డాన్స్ పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశా రు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం గౌరవ సలహాదారుల జూపూడి నాని, కార్యనిర్వాహక అధ్యక్షులు ఆత్మకూరి సురేష్ కుమార్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కొల్లూరి రాజా, ప్రధాన కార్యదర్శి కే టీ మురళి కృష్ణ, కార్యదర్శులు జవాజి నాగు సమయం మంత్రి కుమార్ ఉపాధ్యక్షులు కొల్లిపర నరసింహారావు, చిట్టూరి పశుపతినాథ్ బాబు కొల్లిపర పూర్ణ ప్రదీప్, ఉత్సవ కమిటీ కన్వీనర్ కొల్లూరి రాధాకృష్ణ గుప్తా, ఆర్థిక సలహాదారులు సమయమంతుల ముత్యాలరావు, కృష్ణాజిల్లా ఆర్యవైశ్య సంఘం అవార్డుల ప్రధాన కమిటీ చైర్మన్ మామిడి ప్రసాద్, ప్రాంతీయ కార్యదర్శి జల్లూరి స్వరూప్, కృష్ణాజిల్లా వాసవి సేవాదళ్ వైస్ చైర్మన్ చిలకల బాలాజీ గుప్తా, శ్రీ వాసవి మహిళా మండలి గౌరవ సలహాదారుల కొమ్మూరి శారద, కొల్లూరి మంజులత ప్రధాన కార్యదర్శి మామిడి సావిత్రి, కార్యవర్గ సభ్యులు కొల్లూరి పద్మ, కొల్లూరి ఉష, కొల్లూరి అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

# 2023-24 ఖరీఫ్ ధాన్యం కొనుగోలుపై అవగాహన సదస్సు




**గన్నవరం, నవంబర్ 27, మేజర్ న్యూస్ :** ఉంగుటూరు మండలం తేలప్రోలు గ్రామంలో రైతు భరోసా కేంద్రం లో 2023-24 సంవత్సరానికి ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలు పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రైతులకు రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు, గోను సంచులు, వాహనం ద్వారా ధాన్యం తరలించే సమయంలో ఖర్చులు గురించి చర్చించడం జరిగింది, ఆర్.బి.కె లో పంట నమోదు చేసుకున్న రైతులకు పంట నమోదు ధ్రువీకరణ పత్రాలు అందజేయటం జరిగింది, రైతులు పడుతున్న ఇబ్బందుని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం ఈ ఖరీఫ్ సీజన్కు ముందుగానే ధాన్యం నిల్వ చేసుకునే గోన సంచులు రైతులకు అందుబాటులోకి తెచ్చింది, సొంతగా గోనె సంచులు ఏర్పాటు చేసుకున్న రైతులకు సంచికి 3 రూపాయల 30 పైసలు ప్రభుత్వం ఇవ్వనుంది, ప్రతి బస్తా కి రవాణా,హమాలీ కూలి నేరుగా రైతు ఖాతాలో జమ అయ్యేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టనుంది, రైతు భరోసా ద్వారా ధాన్యం వికరించిన రైతులకు 21 రోజులు లోపు వారి ఖాతాలో డబ్బులు నేరుగా జమ చేయడం జరుగుతుందని తెలియజేశారు. ధాన్యం కొనుగోలులో ఏ దశలోనైనా రైతు నష్టపోకుండా పూర్తి పారదర్శకతతో రైతుకు పూర్తి మద్దతు ధర వచ్చే విధంగా చేస్తున్న ఈ ప్రయత్నానికి రైతులందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తేలప్రోలు గ్రామ సర్పంచ్ లాం దిబోరా, పిఎసిఎస్ అధ్యక్షులు తియ్యగూర రామిరెడ్డి, వైసిపి గ్రామ కన్వీనర్ వింత శ్రీనివాసరెడ్డి, తియ్యగూర శ్రీనివాసరెడ్డి, విశ్వనాథపల్లి రవికుమార్ వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వికసిత భారత సంకల్ప యాత్ర కార్యక్రమం





**కంచికచర్ల నవంబర్ 27 మేజర్ న్యూస్ :** వికసిత భారత సంకల్పయాత్ర కార్యక్రమం మండలంలోని పరిటాల గ్రామంలో సోమవారం ఉదయం జరిగింది. స్థానిక పంచాయతీ సచివాలయం టూలో జరిగిన ఈ కార్యక్రమం లో కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే పథకాల గురించి ప్రజలకు వివరించారు. కల్చరల్ వాన్ ద్వారా ప్రధానమంత్రి సందేశాన్ని ప్రభుత్వ పథకాలపై డిజిటల్ వీడియోను స్థానికులకు చూయించారు. చిన్నారుల చేత సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శింపజేశారు. సీనియర్ సిటిజనులను నలుగురిని సన్మానించి సత్కరించారు. సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించిన చిన్నారులకు బహుమతి ప్రధానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యద్దనపూడి ఆనంద్ జోత్స్న, ఎన్టీఆర్ జిల్లా యూత్ ఆఫీసర్ ఎస్ రాము,డి ఎల్ పి ఓ బొజ్జ గాని శ్రీనివాసరావు, ఆర్డబ్ల్యూఎస్ హౌసింగ్ ఏఈ లు, సిడిపిఓ, వ్యవసాయ అధికారి, వైద్యాధికారి, ఏ పీ ఓ రమాదేవి, ఏపిఎం భాస్కర్, మండల స్థాయి అధికారులు, గ్రామ ప్రజాప్రతినిధులు, డ్వాక్రా మహిళలు, బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అసౌకర్యం కలగకుండా పకడ్బందీగా ఏర్పాట్లు







**మచిలీపట్నం, మేజర్న్యూస్ :** కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆదివారము, సోమవారం భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు నేతృత్వంలో జిల్లా అధికార యంత్రాంగం పలు ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించారు. ముఖ్యంగా మంగినపూడి బీచ్ వద్ద ప్రత్యేకంగా డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ జివి సూర్యనారాయణ ఆధ్వర్యంలో కంట్రోల్ విభాగం ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు మంగినపూడి బీచు కు వచ్చే భక్తులను, పర్యాటకులను మైకు ద్వారా అప్రమత్తం చేయడం జరిగింది. ఎవరైనా తప్పిపోయి ఉంటే వారి వివరాలను కూడా మైకు ద్వారా తెలియజేయడం జరిగింది. అలాగే వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి వచ్చిన భక్తులకు అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. చిన్నారుల కోసం ఒక ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసి ఉచితంగా వేడివేడి పాలను అందజేశారు. అదే సమయంలో చిన్నారులు ఎవరు కూడా తప్పిపోకుండా ఉండాలనే ఉద్దేశంతో వారికి వారి తల్లిదండ్రుల ఫోన్ నెంబర్లు కలిగిన బ్యాండ్లను చేతికి కట్టారు. దేవదాయ శాఖ ఆధ్వర్యంలో మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం, మచిలీపట్నం బచ్చుంపేట శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం, వేమవరంలోని కొండాలమ్మ దేవాలయం నుండి భక్తులకు పులిహోర అన్న ప్రసాదం వితరణ చేశారు. మంచినీటి ట్యాంకర్లను ఏర్పాటుచేసి ప్రత్యేక కౌంటర్ల ద్వారా తాగునీరు సరఫరా చేశారు. పార్కింగ్ ప్రదేశం నుండి బీచ్ వద్దకు మరలా బీచ్ నుండి పార్కింగ్ ప్రదేశం కల్పించిన ఉచిత రవాణా సౌకర్యం భక్తులకు యాత్రికులకు ఎంతగానో ఉపయోగపడింది. బీచ్ వద్ద మరింత లోతుకు భక్తులు వెళ్లకుండా, ప్రమాదానికి గురికాకుండ సముద్రంలో గుంజలను నాటి చుట్టూ తాళ్లతో కట్టి పోలీసులు గట్టిగా పర్యవేక్షణ చేశారు. మచిలీపట్నం తహసిల్దార్ విద్య ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది ఓటర్ల అవగాహన కార్యక్రమం- స్వీప్ పై ప్రత్యేక విభాగం ఏర్పాటు చేసి భక్తులకు,పర్యాటకులకు ఓటరుగా నమోదు, ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. మంగినపూడి బీచ్, శ్రీ దత్త రామేశ్వర దేవస్థానం తో పాటుగా మచిలీపట్నం నగరంలోని పాండురంగ స్వామి దేవాలయం వద్ద కూడా గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేశారు. మచిలీపట్నం నగరం నుండి మంగినపూడి బీచ్ వద్దకు వెళ్లి వచ్చుటకు ఆర్టీసీ వారు భక్తుల సౌకర్యం కోసం ఏర్పాటుచేసిన ప్రత్యేక బస్సులు ఎంతగానో ఉపయోగపడ్డాయి. అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు తక్షణమే స్పందించి నివారించేందుకు అగ్నిమాపక వాహనాలను జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉంచింది. బీచ్ వద్ద సముద్ర స్నానానికి వెళ్ళిన భక్తులు పొరపాటున ప్రమాదానికి గురైతే వారిని వెంటనే ఆదుకునేందుకు గజ ఈతగాళ్లను జిల్లా యంత్రాంగం పడవలతో సిద్ధంగా ఉంచింది.

## శబరియాత్రకు అయ్యప్ప స్వాములు సిద్ధం



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** కేరళ రాష్ట్రంలో కొలువై ఉన్న శబరి మల అయ్యప్ప స్వామి వారిని దర్శించుకునేందుకు దివిసీమ నుండి అయ్యప్ప భక్తులు ఇరు ముడులతో సిద్దమ య్యారు. మండల పరిధిలోని వేకనూరు గ్రామానికి చెందిన అయ్యప్ప మాల ధరించిన భక్తులు 40 రోజులుగా ఉదయం, సాయంత్రం చన్నీటి స్నానాలను ఎముకలు కొరికే చలిని సైతం లెక్కచేయకుండా ఆచరించి స్వామి వారికి శరణు ఘోషతో పూజలు నిర్వహించి కార్తీక పౌర్ణమి సోమవారాన్ని పురస్కరించుకుని ఉభయముక్తేశ్వర స్వామి వారి ఆలయంలో పుట్ట శ్రీను గురు స్వామి ఆధ్వర్యంలో ఇరుముడులు కట్టుకుని శబరి మలైలో కొలువై ఉన్న అయ్యప్ప స్వామి వారిని దర్శించుకునేందుకు తరలి వెళ్ళారు. ఇరుముడులు సందర్భంగా మాల ధరించిన భక్తులతో పాటు వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు ఆలయానికి తరలిరావడంతో అయ్యప్ప శరణు ఘోషతో ఆ ప్రాంతం మారుమోగింది.

## ఎన్.ఎస్.ఎస్ విద్యార్థుల సేవలు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ఎన్. ఎస్.ఎస్ విద్యార్థులు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్.ఎస్.ఎస్ ప్రోగామ్ అధికారి అన్నపరెడ్డి శ్రీనివాసరావు పూర్వపు ప్రోగామ్ అధికారి నాగరాజు ల ఆధ్వర్యంలో కార్తీక పౌర్ణమి సోమవారాన్ని పురస్కరించుకుని మోపిదేవిలో కొలువై ఉన్న వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణేశ్వర స్వామి వారి ఆలయంలో సేవలందించేందుకు 22 మంది ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు వారి సేవలను అందించారు. రాష్ట్రం నలుమూలల నుండి భక్తులు భారీగా తరలిరావడంతో ఆలయ కార్యాలయం వద్ద గల అన్నదాన క్యాంటీన్లో వీరి సేవలను అందించారు. దేవస్థాన కార్యనిర్వాహణాధికారి ఎన్.ఎస్ చక్రధర్ రావు ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో వాలంటీర్లు సేవలందించారు.

## విద్యార్థులు ఒక్కసారిగా రోడ్లపైకి గుంపుగా రావడంతో రహదారులపై సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి



**మచిలీపట్నం, మేజర్న్యూస్ :** తరగతులు పూర్తయిన తర్వాత పాఠశాలల విద్యార్థులు ఒక్కసారిగా రోడ్లపైకి గుంపుగా రావడంతో రహదారులు పై అనేక సమస్యలు ఉత్పనమవుతున్నాయని నివారణ చర్యల కొరకు కృష్ణాజిల్లా కలెక్టర్ రాజా బాబుకి, కృష్ణా జిల్లా బీ. సి సంక్షేమ సంఘం అధ్యక్షులు శేకుబోయిన సుబ్రహ్మణ్యం స్పందన కార్యక్రమంలో సోమవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సుబ్రమణ్యం మాట్లాడుతూ తరగతులు పూర్తయిన వెంటనే విద్యార్థులు రోడ్లపై రావడంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతొందన్నారు. దీనివలన అత్యవసర పరిస్థితిలో రోగిని తీసుకువెళుతున్న అంబులెన్స్ లు సైతం నిలిచిపోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని వివరించారు. ఒక్క నిమిషం ఆలస్యమైనా రోగి ప్రాణాలు పోయే ప్రమాదం లేకపోలేదన్నారు. అంతేకాకుండా రద్దీగా ఉంటున్న రోడ్లపైకి విద్యార్థులు గుంపులుగా రావడం వల్ల వారికి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆవేదన చెందారు. కాబట్టి సంబంధిత సమస్యల నివారణకు పాఠశాలల యాజమాన్యాలు తగు ఏర్పాట్లు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టరుకు వినతిపత్రం సమర్పించడం జరిగిందని సుబ్రమణ్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో జోగి శివ, నిక్కు రాధా కృష్ణ, జన్ను గోవింద, ఎన్.కిరణ్, చేబోయిన కోటయ్య, సి. హెచ్.రాముడు. ఎం. పవన్ కుమార్ తదితర బీ.సీ నాయకులు పాల్గొన్నారు.

## బాలశివశంకర్ భగవాన్‌కు విశేష పూజలు



అవనిగడ్డ మేజర్ న్యూస్ : బాలశివశంకర్ భగవాన్‌కు ప్రత్యేక పూజలు చేసి విశేషంగా అలంకరించారు. మండల పరిధిలోని దక్షిణ చిరువోల్లంక, మోపిదేవి మండల పరిధిలోని కోసూరువారిపాలెం కృష్ణానదిపాయల నడుమ స్వయంగా వెలసిన బాలశివశంకర్ భగవాన్‌కు కార్తీక పౌర్ణమి, సోమవారాన్ని పురస్కరించుకుని ఆలయ నిర్వాహకురాలు గుడిసేవ విజయలక్ష్మీ,



ఆలయ అర్చకులు సుబ్బయ్య శాస్త్రిలు వేకువ జామునే స్వామి వారికి ముందుగా కృష్ణానది జలాలతో అభిషేకించి, ప్రత్యేక పూజలు, అర్చనలు అనంతరం స్వామి వారికి నవ విధ అభిషేకాలు నిర్వహించి విశేషంగా అలంకరించారు. ఈ సందర్భంగా సుదీర్ఘ ప్రాంతాల నుండి కనివిని ఎరుగని రీతిలో భారీగా తరలివచ్చి స్వామి వారి ఆవరణలో గల నాగేంద్ర స్వామి వారి పుట్ట వద్ద పూజలు చేసి పాలు పోసిన అనంతరం బాలశివశంకర భగవాన్‌ను దర్శించుకుని స్వామి వారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఆలయ నిర్వాహకులు మధ్యాహ్నం ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో 6 వేల మంది భక్తులు అన్నప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఉదయం ఆలయం వద్ద కోలాటం ఏర్పాటు చేయగా భక్తులు కోలాటంను తిలకించి తన్మయంతో చిందులు వేశారు. భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఆలయ నిర్వాహకురాలు స్వయంగా పర్యవేక్షించారు.

## శాశ్వత కుల ధృవీకరణ పత్రాల మంజూరుకు తగిన ఆదేశాలు ఇవ్వండి

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** ఎస్.సి., ఎస్.టి. బి.సి. లకు శాశ్వత కుల ధృవీకరణ పత్రాల మంజూరుకు తగిన ఆదేశాలు ఇవ్వండి అని సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాసగౌడ్ 'జగనన్నకు చెబుదాం'లో జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేశారు.

# జగనన్నకు చెబుదాం...

## స్పందనకు 92 అర్జీలు

### అర్జీలను నాణ్యతతో పరిష్కరించాలి

### జాయింట్ కలెక్టర్ పి.సంపత్ కుమార్



**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, నవంబర్ 27, మేజర్ న్యూస్ :** జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమంలో అందిన అర్జీలను నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జరిగిన జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సంపత్ కుమార్.. డీఆర్‌వో ఎస్‌వీ నాగేశ్వరరావుతో కలిసి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి అర్జీలు స్వీకరించారు. రెవెన్యూకు సంబంధించి 44, పోలీస్-5, మునిసిపల్, పట్టణాభివృద్ధి-6, పంచాయతీరాజ్-5, సహకార-5, ఆరోగ్యం-3, డీఆర్ డీఏ-3, విభిన్నప్రతిభావంతుల సంక్షేమం-2, అటవీ-2, వ్యవసాయం-2, పౌర సరఫరాలు-2 తదితర మొత్తం 92 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సంపత్ కుమార్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో అందిన ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యమైన పరిష్కారం ఇవ్వాలన్నారు. ముఖ్యంగా ఒకే అంశంపై మళ్లీ మళ్లీ అర్జీలు నమోదు కాకుండా అర్జీలపై అధికారులు దృష్టిపెట్టాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో డ్వామా పీడీ సునీత, జిల్లా మత్స్య అధికారి ఎ.నాగరాజు, పౌర సరఫరాల డీఎం వెంకటేశ్వర్లు, డీఎస్‌వో మోహన్‌బాబు, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఎం.రుక్మాంగదయ్య, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, ఉద్యాన అధికారి బాలాజీ కుమార్, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ జె.సుమన్ తదితర జిల్లాస్థాయి అధికారులతో కలెక్టరేట్ వివిధ సెక్షన్ల అధికారులు పాల్గొన్నారు.

# మత్స్యకారులకు సుస్థిర జీవనోపాధితో పాటు పోషణ, భద్రత

### జిల్లాలో ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలు విజయవంతంగా అమలయ్యేలా కృషిచేయాలి

### మూడో జిల్లాస్థాయి కమిటీ సమావేశంలో అధికారులతో కలెక్టర్ ఎస్.డిల్లీరావు



**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, నవంబర్ 27, మేజర్ న్యూస్ :** మత్స్యకారులకు సుస్థిర జీవనోపాధిని మెరుగుపరచడంతో పాటు ప్రజలకు పోషణ భద్రత కల్పించే లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్న పథకాల అమల్లో జిల్లాను ముందు వరుసలో నిలిపేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ ఎస్.డిల్లీరావు అధ్యక్షతన ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన (పీఎంఎంఎస్‌వై) మూడో జిల్లాస్థాయి కమిటీ (డీఎల్‌సీ) సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పథకం అమలు వివరాలను జిల్లా మత్స్య అధికారి ఎ.నాగరాజు వివరించారు. పథకాన్ని సద్వినియోగం చేసుకునేందుకు వీలుగా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటుచేసి, దరఖాస్తులను స్వీకరించినట్లు వెల్లడించారు. ఇప్పటికే రెండు జిల్లాస్థాయి కమిటీల ద్వారా ఐస్ బాక్సుతో కూడి మోటార్ సైకిళ్లు, ఫిష్ కియోస్కులు (మినీ), ఇన్సులేటెట్ వెహికల్స్, లైవ్ ఫిష్ వెండింగ్ యూనిట్లు, ఫిష్ వాల్యూ యాడెడ్ ఎంటర్‌ప్రైజ్ యూనిట్లు తదితర 103 యూనిట్లకు రూ. 2.42 కోట్ల రాయితీతో ఆమోదం తెలపగా.. వీటిలో వివిధ యూనిట్లు ప్రారంభమైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్నరాయితీతో పీఎంఎంఎస్‌వై విజయవంతానికి ప్రణాళికాయుత చర్యలు తీసుకోవాలని, మంజూరు చేసిన యూనిట్లు వీలైనంత త్వరగా ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ఫిష్ ఆంధ్రా యూనిట్లు విజయవంతంగా ముందుకు సాగేలా చూడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆక్వా ఉత్పత్తులకు స్థానికంగా మార్కెటింగ్ సదుపాయాలు కల్పించేందుకు రూపొందించిన హబ్ అండ్ స్పోక్స్ నమూనా జిల్లాలో అమలుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. సోమవారం పీఎంఎంఎస్‌వైపై జరిగిన మూడో జిల్లాస్థాయి సమావేశంలో లైవ్ ఫిష్ వెండింగ్ సెంటర్లకు సంబంధించి 9 దరఖాస్తులు, ఇన్సులేటెడ్ వెహికల్స్‌కు సంబంధించి 17, ఫిష్ కియోస్కుల (మినీ)కు సంబంధించి 356, ఐస్ బాక్సులతో కూడిన మోటారు సైకిళ్లకు సంబంధించి 15 దరఖాస్తులు తదితర మొత్తం 414 దరఖాస్తులుపై చర్చించి.. వాటికి ఆమోదం తెలిపినట్లు వెల్లడించారు. ఈ-మత్స్యకార్ పోర్టల్‌లో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో అధికారులు క్షుణ్నంగా తనిఖీ చేసిన అనంతరం జిల్లాస్థాయి కమిటీకి పంపినట్లు వివరించారు. ఆమోదం తెలిపిన యూనిట్లు త్వరితగతిన గ్రౌండ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ డిల్లీరావు ఆదేశించారు. సమావేశంలో జిల్లా మత్స్య అధికారి ఎ.నాగరాజు, ఇరిగేషన్ ఈఈ కృష్ణారావు, ఎల్‌డీఎం కె.ప్రియాంక, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఎం.రుక్మాంగదయ్య, జిల్లా మత్స్యకారుల సొసైటీ డైరెక్టర్ ఎల్.గోవిందరాజులు, డీఆర్‌డీఏ ఏపీడీ కిరణ్, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ కృష్ణంరాజు, వ్యవసాయ అధికారి అనిత తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో నూతన హంగులతో హైవే బస్టాండ్



**జగ్గయ్యపేట నవంబర్ 27 మేజర్ న్యూస్ :** పట్టణంలో, ఆటోనగర్ సమీపంలో రూ.కోటితో నిర్మిస్తున్న హైవే బస్టాండ్ పనులను సోమవారం ప్రభుత్వ విప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను పరిశీలించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ పట్టణ ప్రజల చిరకాల వాంఛ అయిన హైవే బస్టాండు నిర్మాణం త్వరలో సకలహంగులతో పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. విజయవాడ - హైదరాబాద్ సర్వీస్ చేసే ప్రతి బస్సు ఈ హైవే బస్టాండ్ వద్ద ఆగుతుందని దీనివల్ల పట్టణ ప్రజలకు ప్రయాణ భారం తగ్గుతుందని చెప్పారు. ఇక్కడే ఎలక్ట్రికల్ బస్సులకు చార్జింగ్ పాయింట్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. హైవే పై బస్టాండ్ ఉండటంవల్ల జగ్గయ్యపేట పట్టణం వ్యాపారపరంగా, పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కౌన్సిలర్లు పూసల పుల్లారావు, తన్నీరు నాగేంద్ర, కాంట్రాక్టర్ వాసు, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత సమాచారాన్ని సేకరించుటపై చర్యలు తీసుకోవాలి



**జగ్గయ్యపేట నవంబర్ 27 మేజర్ న్యూస్ :** నియోజకవర్గ వ్యాప్తంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వారు తమ యొక్క అధికారాన్ని అడ్డుపెట్టుకొని సచివాలయ వాలంటీర్ల ద్వారా ప్రజలను భయపెడుతూ బెదిరిస్తూ ప్రజల యొక్క వ్యక్తిగత సమాచారాన్ని చెప్పాలని లేకుంటే మీకు పెన్షన్, అమ్మ ఒడి, ఆసరా పథకం ద్వారా వచ్చే డబ్బులను రాకుండా చేస్తామని ప్రజల నుండి బలవంతంగా వారి యొక్క వేలిముద్రలను, వారి కుటుంబ సభ్యులకు ఫోన్ నెంబర్లు చెప్పాలని వాటి ద్వారా వచ్చే ఓటిపిలను చెప్పాలని ఒత్తి చేయడం జరుగుతుందని తెలుగుదేశం పార్టీ సభ్యులు ఆరోపించారు. కావున ఈ విషయంపై చర్యలు తీసుకోవాలని తాసిల్దార్‌కి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు మేక వెంకటేశ్వర్లు, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి మైనేని రాధాకృష్ణ, కౌన్సిలర్లు కన్నెబోయిన రామలక్ష్మి, గొట్టే నాగరాజు తెదేపా నాయకులు మెడకా కోటేశ్వరరావు,కటికల అనిల్, కర్ల జోజి, సిమ్మసత్తి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### లైన్స్ క్లబ్ ఆఫ్ హనుమాన్ జంక్షన్ ఆధ్వర్యంలో

## మొక్కలు నాటే కార్యక్రమం



**హనుమాన్ జంక్షన్, నవంబర్ 27, మేజర్ న్యూస్ :** లైన్స్ క్లబ్ ఆఫ్ హనుమాన్ జంక్షన్ ఆధ్వర్యంలో సోమవారం పేరికీడు గ్రామంలోని శివాలయంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రెసిడెంట్ చలసాని వెంకటేశ్వర్లు, సెక్రెటరీ అక్కినేని రాఘవేంద్రరావు, ఖజానాధికారి కల్లేపల్లి నారాయణరావు, నండూరి శర్మ, ఆలయ కమిటీ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న సహకార కళాజాత



**మొవ్వ మేజర్ న్యూస్:** నాబార్డ్ వారి సౌజన్యంతో కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ఆధ్వర్యంలో కీర్తన కల్చరల్ సొసైటీ కళాకారులు సోమవారం మొవ్వ, మొవ్వపాలెం గ్రామాల్లో ప్రదర్శించిన డిజిటల్ ఆర్థిక అక్షరాస్యత అవగాహన సాంస్కృతిక కళాజాత కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా, ప్రధానమంత్రి సురక్ష యోజన కిసాన్ క్రెడిట్ కార్డు, ఏటీఎం, రూపే, డెబిట్ కార్డ్, నగదు రహిత ఆర్థిక లావాదేవీలు, సహకార కేంద్ర బ్యాంకు ద్వారా వివిధ రకాల  రుణ సౌకర్యాలు, పొదుపు ఖాతాలు, అలాగే సహకార సంఘాల ద్వారా రైతాంగానికి అందే ప్రయోజనాలపై కళాజాత కార్యక్రమాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో మొవ్వ బ్రాంచ్ మేనేజర్ సత్యనారాయణ మొవ్వ, మొవ్వపాలెం సహకార సంఘాల సీఈఓ లు  జె. సత్యనారాయణ, జగదీష్ పలువురు రైతులు పాల్గొన్నారు.

# కార్తీకమాసం సందర్భంగా విశేషపూజలు






**విజయవాడ, మేజర్ న్యూస్ :** శ్రీ శోభకృత్ నామ సంవత్సరము కార్తీకమాసం సందర్భంగా దేవస్థానంలో శ్రీ స్వామి వారికి విశేషంగా నెలరోజులు ఉదయం శ్రీ విఘ్నేశ్వర పూజ మొదలు కొని, మహాన్యాసం, రుద్ర హోమం, రుద్ర జప త్రిశతి నామావళి అర్చన, శ్రీ మహాన్యాసపూర్వక ఏకాదశ (11 రుద్రములతో) రుద్రాభిషేకము, నీరాజన మంత్ర పుష్పములు అనంతరం పూజ రుసుము చెల్లించిన ఉభయదాతలకు నిత్యం స్వామి వారి తీర్థ ప్రసాదములు అందించబడునని దేవస్థాన కార్యనిర్వహణాధికారి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. కార్తీక మాస నెలరోజులు పూజలకు గాను పూజ రుసుము రూ.2100ల కావున ఆసక్తి గల భక్తులు దేవస్థానం కౌంటర్ నందు సంప్రదించి రుసుము చెల్లించి రశీదు పొంది గోత్రనామములు నమోదు చేసుకోవాలన్నారు. దేవస్థానంనకు రాలేని భక్తులు రుసుము రూ.2100లను ఆన్లైన్ పేమెంట్ ద్వారా దేవస్థానం బ్యాంక్ అకౌంట్ నందు జమ చేసి ట్రాన్సాక్షన్ ఐడీ వివరాలతో పాటు తమ గోత్రనామాలు దేవస్థానం కౌంటర్ ఫోన్.7093728892నకు మెసెజ్ ద్వారా తెలియపరచి నమోదు చేసుకొనగలరని పేర్కొన్నారు. పై తెలుపబడిన పూజ కార్యక్రమాలు (దేవస్థానంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల దృష్ట్యా) ఋత్విక్‌లచే ఉభయ దాతల గోత్ర నామములతో జరుపబడును. కావున భక్తులు సహకరించి స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని ఆయన కోరారు.



## ప్రభుత్వ ఆస్పత్రికి మరో కొత్త హంగు




**జగ్గయ్యపేట నవంబర్ 27 మేజర్ న్యూస్ :** పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రికి మరో కొత్త హంగు రాబోతున్నది. ఆసుపత్రి ఆవరణలో రూ.12 లక్షలతో వాటర్ ఫౌంటెయిన్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. దానిలో భాగంగా సోమవారం ఆసుపత్రిలో ప్రభుత్వ విప్, శాసనసభ్యులు సామినేని ఉదయ భాను స్థానిక నాయకులతో కలిసి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ ఆసుపత్రిని 3.5 కోట్ల రూపాయలతో అనేక రకాలుగా అభివృద్ధి చేశామ న్నారు. ఇటీవల ఆసుపత్రి నందు రూ. 26 లక్షలతో సిసి రోడ్డు, ప్రధాన గేట్ల పనులు, క్యాంటీన్ పూర్తి చేసినట్లు తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాల్లో భాగం గా ఆస్పత్రిని మరింత అందంగా తీర్చిదిద్దేందుకు రూ. 12 లక్షలతో వాటర్ ఫౌంటెయిన్‌ని కూడా నిర్మిస్తున్నట్లు ఉదయభాను తెలిపారు. త్వరలో పనులు ప్రారంభమవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు కటారి హరిబాబు, కౌన్సిలర్లు పూసల పుల్లారావు, తన్నీరు నాగేంద్ర, కాంట్రాక్టర్ తిరుమలరావు, గుంజ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాప్రతిభకు అవకాశాలు

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** క్రీడాకారుల్లో దాగియున్న ప్రతిభను వెలికితీసి జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులుగా తీర్చిదిద్దేంకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు విజయవంతానికి కృషిచేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్ అధికారులను కోరారు. డిసెంబర్ 15వ తేదీ నుంచి జిల్లాలో నిర్వహించనున్న ఆడుదాం ఆంధ్రా క్రీడాపోటీలకు సంబంధించిన పోస్టర్‌ను సోమవారం కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ హాల్‌లో జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ స్థాయి నుంచి క్రీడాకారుల్లో ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసి అంతర్జాతీయ క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా పోటీలను నిర్వహించాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా జిల్లాలోని 605 సచివాలయాల పరిధిలో 245 క్రీడా మైదానాల్లో క్రికెట్, వాలీబీల్, కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్ వంటి ప్రముఖ క్రీడలతో పాటు స్థానిక ప్రాధాన్యమున్న క్రీడలకు సంబంధించిన పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పోటీల్లో అధిక సంఖ్యలో క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించేందుకు క్రీడాకారుల రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలన్నారు. ప్రతి గ్రామం నుంచి ఏదో ఒక క్రీడలో క్రీడాకారులు తప్పనిసరిగా పోటీలో పాల్గొనేలా చేయాల్సిన బాధ్యతను స్థానిక అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. క్రీడాకారులు 1902 నంబర్‌కు కాల్‌చేసి లేదా తమ సమీపంలోని సచివాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకునేలా ప్రోత్సహించాలన్నారు. క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో క్రీడలకు సంబంధించి నియోజకవర్గ స్థాయిలో రూ.35 వేలు ప్రథమ బహుమతి, రూ.15 వేలు ద్వితీయ బహుమతి, రూ.5 వేలు తృతీయ బహుమతిని.. జిల్లాస్థాయిలో రూ. 60 వేలు ప్రథమ, రూ. 30 వేలు ద్వితీయ, రూ. 10 వేలు తృతీయ బహుమతి గానూ రాష్ట్రస్థాయిలో రూ. 5 లక్షలు ప్రథమ, రూ. 3 లక్షలు ద్వితీయ, రూ. 2 లక్షలు తృతీయ బహుమతులుగా క్రీడాకారులకు నగదు ప్రోత్సాహకాలను అందజేయనున్నట్లు తెలిపారు. బ్యాడ్మింటన్ డబుల్స్‌కు సంబంధించి నియోజకవర్గ స్థాయిలో రూ. 20 వేలు, రూ. 10 వేలు, రూ.5వేలు.. జిల్లాస్థాయిలో రూ. 35 వేలు, రూ. 20 వేలు, రూ. 10వేలుబీ రాష్ట్రస్థాయిలో రూ. 2 లక్షలు, రూ. లక్ష, రూ. 50 వేలు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా అందజేయడం జరుగుతందని వివరించారు. పోటీలో పాల్గొనే క్రీడాకారులకు అవసరమైన క్రీడా పరికరాలను అందజేయడం జరుగుతోందన్నారు. పోటీల నిర్వహణకు సంబంధించి 1210 టెన్నీక్వాయిట్ రింగ్‌లు, స్టేజ్ 1 వాలీబాల్ క్రీడల నిర్వహణకు 1815 వాలీబాల్స్, 605 నెట్‌లు, స్టేజ్ 2 వాలీబాల్ పోటీలకు 80 బాల్స్‌బీ స్టేజ్ 1 బ్యాడ్మింటన్‌కు రాకెట్లు 3630, 605 నెట్లుబీ నైలాన్ కాక్స్ 1815, బ్యాడ్మింటన్ స్టేజ్-2కు 160 రాకెట్లు, 270 కాక్స్, కబడ్డీ పోటీలకు 700 నీ క్యాప్స్, 700 యాంకిల్స్‌బీ క్రికెట్ పోటీల నిర్వహణకు 1815 బేసిక్ బాల్స్, ప్రొఫెషనల్ ఎస్‌జీ 60, లెదర్ బాల్స్ 54 తదితర క్రీడా సామాగ్రి ఇప్పటికే క్రీడాధికారులకు జిల్లా క్రీడాప్రాధికార సంస్థకు ప్రభుత్వం పంపిణీ చేయడం జరిగిందన్నారు. క్రీడాపోటీలను విజయవంతం చేయడం ద్వారా ఆడుదాం ఆంధ్రాలో జిల్లాకు గుర్తింపు తీసుకొచ్చేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని, క్రీడాప్రాంగణాల వద్ద వైద్య శిబిరాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి జాయింట్ కలెక్టర్ సంపత్ కుమార్ సూచించారు. పోస్టర్ విడుదల కార్యక్రమంలో డీఆర్‌వో ఎస్‌వీ నాగేశ్వరరావు, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి కొడాలి అనురాధ, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, జిల్లా టీబీ నియంత్రణ అధికారి డా. ఉషారాణి, క్రీడాప్రాధికార సంస్థ చీఫ్ కోచ్ అజీజ్, డ్వామా పీడీ జె.సునీత, ఐసీడీఎస్ పీడీ జి.ఉమాదేవి, ఉద్యాన అధికారి బాలాజీకుమార్, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ జె.సుమన్, గిరిజన సంక్షేమ అధికారి రుక్మాంగదయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేర్లను నమోదు చేసుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

మస్కట్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్రీడా నైపుణ్యాన్ని ప్రోత్సహించడానికి, క్రీడల ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడానికి ప్రతిభావంతులైన క్రీడాకారులను కనుగొని వారిని పెద్ద వేదికకు పరిచయం చేయాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం మొట్టమొదటిసారిగా రాష్ట్ర వ్యాప్తంగా క్రీడా కార్యక్రమాన్ని వచ్చే డిసెంబర్ 15వ తేదీ నుండి వచ్చే ఏడాది ఫిబ్రవరి 3వ తేదీ వరకు నిర్వహిస్తోందన్నారు. కబడ్డీ, ఖోఖో, క్రికెట్, వాలీబాల్, షటిల్ బ్యాడ్మింటన్ అనే ఐదు క్రీడా విభాగాల్లో పోటీలు ఉంటాయని, 15 సంవత్సరాల పైబడిన పురుషులు, మహిళలు ఈ క్రీడా పోటీల్లో పాల్గొనవచ్చన్నారు. వారికి వేరువేరుగా పోటీలు నిర్వహిస్తారన్నారు. ఈ పోటీలు సచివాలయం, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్రస్థాయిల్లో నిర్వహించడం జరుగుతుందన్నారు. పోటీలలో పాల్గొనే వారికి ప్రభుత్వమే ఉచితంగా క్రీడా పరికరాలను అందజేస్తుందన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు 1902కి కాల్ చేయడం గానీ లేదా సమీపంలోని సచివాలయంలో తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. జిల్లా అధికారులు కూడా వారి పరిధిలో క్రీడాకారులను ప్రోత్సహించి ఈ క్రీడల్లో పాల్గొనే విధంగా తోడ్పడాలన్నారు. క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో క్రీడా పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విజేతలకు నియోజకవర్గస్థాయిలో వరుసగా 35,000, 15,000, 5,000 రూపాయలు నగదు బహుమతి అందజేయడం జరుగుతుందన్నారు. అలాగే జిల్లా స్థాయిలో వరుసగా 60వేలు, 30వేలు, 10 వేల రూపాయలు, రాష్ట్రస్థాయిలో వరుసగా 5 లక్షలు, 3 లక్షలు, 2 లక్షల రూపాయలు నగదు బహుమతి అందజేయడం జరుగుతుందన్నారు. బ్యాడ్మింటన్ డబల్స్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విజేతలకు నియోజకవర్గస్థాయిలో వరుసగా 20వేలు, 10 వేలు, 5వేల రూపాయలు, జిల్లాస్థాయిలో వరుసగా 35వేలు, 20 వేలు, 10 వేల రూపాయలు, రాష్ట్రస్థాయిలో వరుసగా 2 లక్షలు, ఒక లక్ష, 50 వేల రూపాయలు అందజేయడం జరుగుతుందన్నారు. పేర్ల నమోదు కార్యక్రమాన్ని వచ్చే మూడు రోజుల్లో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. అనంతరం ఇటీవల కర్నూలు లో జరిగిన రాష్ట్రస్థాయి అండర్ 17 విభాగంలో వెయిట్ లిఫ్టింగ్ క్రీడల్లో ద్వితీయ స్థానం సాధించిన అజయ్ బాబును ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభినందించారు. మరింత ఉన్నత స్థాయికి చేరుకొని జిల్లాకు రాష్ట్రానికి మంచి పేరు తీసుకుని రావాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పెద్దిరోజా, జడ్పీ సీఈవో వి జ్యోతిబసు, మూడావిసి రాజ్యలక్ష్మి, జిల్లా క్రీడల చీఫ్ కోచ్ ఝాన్సీ లక్ష్మి తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.



### శివనామస్మరణంతో

## దద్దరిల్లిన దివిసీమ

(మొదటిపేజీ తరువాయి)



స్వామి వారి ఆలయం, రాజరాజేశ్వరి సహిత రాజశేఖర స్వామి వారి ఆలయం, గీతామందిరం, లక్ష్మీనారాయణ స్వామివారి ఆలయం, గ్రామదేవత లంకమ్మ అమ్మవారి ఆలయాలతో పాటు, మండల పరిధిలోనిత వేకనూరు ఉభయముక్తేశ్వర స్వామి వారి ఆలయం, దక్షిణ చిరువోల్లంక శివాలయం, పులిగడ్డలోని వెంకటేశ్వరస్వామి వారి ఆలయాల్లో భక్తులు పెద్ద ఎత్తున పూజలు నిర్వహించి కార్తీక దీపాలను వెలిగించారు. రాజశేఖరస్వామి వారి దేవస్థానంలో తెల్లవారు జామున 3 గంటల నుండే స్వామి వారికి అభిషేకాలు నిర్వహించేందుకు భక్తులు కిలో మీటర్ మేర బారులు తీరారు. ఆలయ ప్రధాన అర్చకులు ఘంటశాల సంతోష్ పవన్ శర్మ, రాజశేఖర శర్మ(పసి)లు స్వామి వారికి విశేష పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ ఆవరణలో గల నాగేంద్ర స్వామి వారి పుట్టలో పాలు పోసి ఉసిరి, జమ్మి చెట్లకు పూజలు నిర్వహించి కార్తీక మాసంలో ఉసిరి చెట్టు యొక్క ప్రాముఖ్యతను గురించి ఆలయ అర్చకులను అడిగి తెలుసకున్నారు. దివిసీమ వ్యాప్తంగా కనివిని ఎరుగని రీతిలో భక్తులు ఆలయాలకు తరలివచ్చి కార్తీక దీపాలను వెలిగించారు. ఎక్కువ మంది కార్తీక పౌర్ణమి నోములు నోచుకుని రాత్రి సమయంలో కూడా భక్తులు భారీగా ఆలయాలకు తరలివచ్చి స్వామి వారికి పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. లంకమ్మ అమ్మవారి దేవస్థానం, రాజశేఖర స్వామి వారి దేవస్థానం ఆలయ చైర్మన్లు అన్నపరెడ్డి రామదాసు, సింహాద్రి రామనాధన్ బాబు, ఆలయ కార్యనిర్వాహణాధికారి యార్లగడ్డ శ్రీనివాసరావులు భక్తులకు కావలసిన ఏర్పాట్లను పర్యవేక్షించారు. లక్ష్మీనారాయణ స్వామి వారి ఆలయ చైర్మన్ పోతరాజు భాస్కరరావు ఏర్పాట్లు పర్యవేక్షించగా, గీతామందిరంలో రేపల్లె రామకృష్ణ- కుసుమ దంపతులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించగా రాత్రి సమయంలో కోటి దిపోత్సవం నిర్వహించడంతో దీపోత్సవ వెలుగులలో ఆలయం దగదగ మెరిసింది. మొత్తం మీద దివిసీమ వ్యాప్తంగా ఆఆధ్యాత్మిక శోభ వెల్లువిరియడంతో శివనామస్మరణానికి దద్దరిల్లింది.

# ఓటు ఒక వజ్రాయుధం

## జెడ్పీటీసీ సభ్యురాలు అన్నవరపు ఎలిజా బెత్ రాణి



**గన్నవరం, నవంబర్ 27, మేజర్ న్యూస్ :** ఓటే వజ్రాయుధం ఆ వజ్రాయుధాన్ని వినియోగించు కొనేందుకు అర్హత గల ప్రతి ఓటరు ఓటరుగా నమోదు కావాలని గన్నవరం జెడ్పీటీసీ సభ్యురాలు అన్నవరపు ఎలిజా బెత్ రాణి పిలుపునిచ్చారు. ఆమె ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓటు లేని వ్యక్తులు ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఓటరుగా నమోదుకు కావడంతో పాటు రాబోయే ఎన్నికల్లో ఓటు వేయాల్సి ఉందన్నారు. రాబోయే సాధారణ ఎన్నికలు సందర్భంగా విస్తృత స్థాయిలో స్పెషల్ సమ్మరీ కార్యక్రమం జరుగుతోందని ప్రతి ఒక్కరు తమ ఓటును ఉందో... లేదో సరిచూసుకొని ఓటరుగా నమోదుకు కావాలని ప్రజలకు విజ్ఞప్తి చేసారు. 2024 జనవరి 1 నాటికి ఓటరుగా అర్హత కలిగి 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటరు గా నమోదు కావాలని పిలుపు నిచ్చారు. బి ఎల్ ఓ లు కూడా వారి పరిధిలో ఉన్న ప్రతి ఒక్క అర్హత కలిగిన ఓటరును ఓటరుగా నమోదు చేయాల్సి ఉందన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు అవ్వడం పారదర్శక విధానంలో రూపొందించిన ఓటరు జాబితా అని తెలియ చేశారు. పారదర్శకత తో కూడిన స్వచ్ఛ ఓటరు జాబితాను సిద్ధం చేసేందుకు స్పెషల్ సమ్మరీ కార్యక్రమాలు ప్రభుత్వం నిర్వహిస్తున్నామన్నారు. ఒకవేళ ఓటు లేకపోతే ఫారం 6 ద్వారా నమోదు కావాలని, ఓటరు జాబితా నుంచి పేరు తొలగింపు, మరణించిన వారి కొరకు ఫారం 7 ద్వారా, ఒక నియోజకవరం నుంచి వేరే నియోజవర్గం మార్పు, పాత చిరునామా నుంచి కొత్త చిరునామా, పేర్లు కు మార్పు కొరకు ఓటుర్సు ఫారం 8 ద్వారాను దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని అన్నారు. పారదర్శకత తో కూడిన ఓటరు జాబితా ఏర్పాటు చేసుకుని స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించు కోవడం మనందరి బాధ్యతగా పేర్కొన్నారు. మంచి ఓటరు జాబితా రూపొందించేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ప్రజా స్వామ్య వ్యవస్థ లో ఓటు వజ్రాయుధం అని, తప్పకుండా వినియోగించు కొవాలన్నారు. ఓటరు నమోదు ప్రక్రియపై ప్రత్యేక సమ్మరీ కార్యక్రమం జరుగుతుందని ఓటరు నమోదు కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించాల్శిన భాధ్యత ప్రజలందరి మీద ఉందని అన్నారు. ఓటరు నమోదు కార్యక్రమాన్ని ప్రభుత్వం నిజాయితీగా పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా ఓటరు నమోదు పై అవగాహన కల్పించే విధంగా ఓటు మన హక్కుతో పాటు ఓటు యొక్క విలువ ప్రతి ఒక్కరికీ తెలియ చెయ్యాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండడం మాత్రమే కాదు ఓటు ను వేయాల్సి ఉందన్నారు. ఓటు లేని వారు తప్పనిసరిగా ఓటురుగా చేరాలని ఆమె అన్నారు.

# భక్తులతో కిటకిటలాడిన దేవాలయాలు





**నందిగామ, నవంబర్ 27, మేజర్ న్యూస్:** కార్తీక మాస మహోత్సవంలో భాగంగా కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని పరమశివునికి అత్యంత ప్రీతిపాత్రమైన సోమవారం నందిగామపట్నంలో వేంచేసి ఉన్న శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం తెల్లవారుజాము నుండి ఉపవాస దీక్షతో పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులు కార్తీక జ్యోతులు ఆలయ ప్రాంగణంలో వెలిగించి దీపలక్ష్మికి పూజలు చేశారు.

రామలింగేశ్వర స్వామి దేవాలయంలో బారులు తీరి స్వామివారికి మహన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకాలు విశేష అర్చనది పూజలు వైదిక సాంప్రదాయ పద్ధతిలో శాశ్వతంగా నిర్వహించారు, స్థానిక రెవిన్యూ కాలనీ అంకమ్మ తల్లి దేవాలయంలో అర్చక స్వాములు సాయి శర్మ,, ఆంజనేయ ప్రసాద్ శర్మ, శేష సాయి శర్మ ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చారణ నడుమ పంచరామస్వామికి అభిషేకాలు బిల్వ పత్ర అర్చనది పూజలు నిర్వహించారు. పుష్పాలంకరణలో శ్రీరామలింగేశ్వర స్వామి, ఆలయాల్లో జ్యోతులు వెలిగిస్తూ దీపలక్ష్మికి పూజలు చేస్తున్న భక్తులు, భక్తులతో పోటెత్తారు. మండలంలోని పలు శైవ క్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి, కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని పరమశివునికి అత్యంత ప్రీతిపాత్రమైన సోమవారం పర్వదినాన తెల్లవారుజాము నుండి భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి ఉపవాస దీక్షలతో గోళ్ళమూడి గ్రామంలో శంభులింగేశ్వర స్వామి దాములూరు, రాఘవాపురం రామలింగేశ్వర స్వామి,కూడలి సంగమేశ్వర స్వామి, ఆలయాల్లో స్వామివారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు, విశేష అర్చనలు, పూజలు జరిగాయి భక్తులు ఆలయాల ప్రాంగణంలో కార్తీక జ్యోతులు వెలిగించి దీపలక్ష్మికి పూజలు చేశారు.

# పార్టీ కుటుంబానికి ఏ చిన్న కష్టం వచ్చినా నేనున్నా..



## ఎమ్మెల్యే వల్లభనేని వంశీ

**గన్నవరం, నవంబర్ 27, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలో వైయస్సార్సీపి కుటుంబంలో ఏ ఒక్కరికి చిన్న కష్టం వచ్చినా తాను అండగా ఉండి ఆదుకుంటానని ఎమ్మెల్యే వల్లభనేని వంశీ భరోసా ఇచ్చారు. గన్నవరం మండలం సూరంపల్లి గ్రామపంచాయతీ దివంగత సర్పంచ్ పొలపాక బాబురావు కుటుంబాన్ని సోమవారం ఆయన పరామర్శించారు. బాబురావు చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఆయన చనిపోయిన రోజున తాను అందుబాటులో లేకపోవడంతో రాలేకపోయానని, ఏప్పుడు బాబాయ్ అని ఆప్యాయంగా పిలిచే సర్పంచ్ అకాల మరణం చెందడం తనను ఎంతగానో కలచివేసిందని పేర్కొన్నారు. ఆయన కుటుంబానికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని చెప్పారు. గ్రామాల్లో పార్టీ కార్యకర్తలకు నాయకత్వం ఏప్పుడు అందుబాటులో ఉండి వారి కష్టాలు బాధలు తెలుసుకుని తన దృష్టికి తీసుకువస్తే చేతనైన విధంగా వారికి సహాయం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి తోట వెంకయ్య, గన్నవరం ఎంపీపీ అనగాని రవి, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు ఎండి గౌసాని, గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



**నందిగామ, నవంబర్ 27, మేజర్ న్యూస్ :** పట్టణంలోని అనాసాగరం 20 వ వార్డులో సిసి రోడ్,డ్రైనేజీ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే డాక్టర్ మొండి తోక జగన్ మోహన్ రావు శంకుస్థాపన చేశారు. మున్సిపల్ సాధారణ నిధులు రూ.8.30 లక్షల అంచనా వ్యయంతో సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సహకారంతో నందిగామ పట్టణాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు, ప్రణాళికలు రూపొందించాం త్వరలోనే నందిగామలో మరిన్ని అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టబోతున్నాం. గత తెలుగుదేశం పాలకుల హయాంలో అభివృద్ధిలో నందిగామ చివరి స్థానంలో ఉంటే మన ప్రభుత్వం హయాంలో నందిగామ అభివృద్ధిలో మొదటి పది స్థానాల్లో నిలిచింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధుల వినియోగంలో అగ్రభాగాన ఉన్నాం అన్నారు.ప్రజలకు సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధికి కూడా సమ ప్రాధాన్యమిస్తూ వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ముందుకు వెళుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మహమ్మద్ మస్తాన్, మున్సిపల్ కమిషనర్ జయరాం, ఏఈ, కౌన్సిల్ ఆప్షన్ సభ్యులు, వార్డు ఇన్చార్జిలు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ నూతన కార్యవర్గం



**నందిగామ, నవంబర్ 27, మేజర్ న్యూస్ :** ముప్పాళ్ళ గ్రామంలోని సెవెంత్ డే అడ్వెంటిస్ట్ చర్చిలో నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ సర్వసభ్య సమావేశం జిల్లా అధ్యక్షులు కె.హానోకు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బొక్కా జార్జి ముల్లర్ మాట్లాడుతూ - చందర్లపాడు మండల కార్యవర్గ సభ్యులు ఐక్యతతో అందరికీ అందుబాటులో ఉండే విధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని, క్రిస్మస్ సమావేశాలు నిర్వహించాలని, చర్చిల దగ్గర అవసరత ఉన్నవారికి బోర్ పంపులు వేయటానికి అర్హత ఉన్నవారు ఎన్సిసిని సంప్రదించాలని కోరారు. అనంతరం చందర్లపాడు మండల అధ్యక్షులుగా విజయ్, క్రియాశీలక అధ్యక్షులుగా పాల్ వినీల్, ప్రధాన కార్యదర్శిగా విక్టర్ జోషి, కోశాధికారిగా దేవరాజు, ఉపాధ్యక్షులుగా రమేష్, ప్రేమ రాజు, కార్యదర్శులుగా వీరయ్య, కాంతారావులను నియమిస్తూ నియామక పత్రాలను, ఐడెంటి కార్డులను అందజేశారు. ఈ సమావేశంలో రీజినల్ చైర్మన్ పాల్ శంకర రెడ్డి, జిల్లా కార్యదర్శి రాజు, జయంతరావు పాల్గొన్నారు.



17వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999